

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
ఆదివారం | 6 జులై 2025
పేజీలు 8


# టి.సుండుపల్లిలో పుష్ప అరెస్టు



## సుండుపల్లి కేంద్రంగా అక్రమ రవాణా

### సహకరిస్తుంది ఎవరు?

- అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ అరెస్టు
- 81 లక్షల విలువ గల 26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా అదనపు ఎస్పీ

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం టీ.సుండుపల్లి మండలంలో ఎర్రచందనం తరలిస్తున్న పుష్పను పోలీసులు అరెస్టు చేశారు. అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లి మండలం, రాయవరం గ్రామం, కావలిపల్లె అటవీ ప్రాంతంలో అక్రమంగా ఎర్రచందనం దుంగలు తరలిస్తున్నారని అన్నమయ్య జిల్లా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు పక్కా సమాచారం మేరకు రాయచోటి డి.ఎస్పి యం.ఆర్. కృష్ణమోహన్ ఆధ్వర్యంలో రాయచోటి రూరల్ సీఐ ఎన్.వరప్రసాద్, టి.సుండుపల్లి ఎస్ఐ యం.శ్రీనివాసులు, రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది మరియు టి.సుండుపల్లి పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కావలిపల్లె అటవీ ప్రాంతంలో కాపుకాసి, అక్రమంగా ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న ఆండీ గోవిందన్‌ను శనివారం అరెస్ట్ చేసి 26 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ అరెస్ట్ చేసిన ఆండీ గోవిందన్, విచారణలో భాగంగా వెల్లడించిన వివరాల మేరకు తమిళనాడు రాష్ట్రంలోని మరి కొందరు అంతర్ రాష్ట్ర స్మగ్లర్లు తప్పించుకు పోయినట్లు తెలిసిందన్నారు. వారిపై గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అటవీ సంపదను, ముఖ్యంగా ఎర్రచందనాన్ని రక్షించడంలో ప్రజల భాగస్వామ్యం చాలా కీలకమని అదనపు ఎస్పీ ఉద్ఘాటించారు. మిగతా 2లో



# మతసామరస్యానికి నిదర్శనం మొహరం పండుగ

- ఈడిగపల్లి మొహర్రం వేడుకలలో పాల్గొన్న చమర్తి
- ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

**వీరబల్లి,మేజర్ న్యూస్:** మతసామరస్యానికి ప్రత్యేకంగా మొహరం పండుగ నిలుస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. వీరబల్లి మండలం ఈడిగపల్లి లో జరిగిన మొహరం వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చమర్తికి ఘన స్వాగతం పలికి దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రతి గ్రామంలోనూ అందరూ కలిసి చేసుకునే పండుగగా మొహరం నిలుస్తుందని, ఇలాంటి పండుగల వలన గ్రామాలలో ఐక్యత పెంపొందుతుందని, ఈడిగపల్లి మిగతా 2లో



# చెయ్యేరు నది నుండి ఇసుకను తవ్వేస్తున్నారు



2లో

- ఉచిత ఇసుక పక్కదారిలో మళ్లింపు
- గృహాల నిర్మాణానికి ఇసుక అని ప్రభుత్వం వెల్లడి
- కాంట్రాక్టర్లు తమ పనులకు యెద్దేచ్ఛగా తరలింపు
- నిఘా అధికారులు ఎక్కడ
- చెయ్యేరు నది నీ ఖాళీ చేసే పనిలో ఉన్న ఇసుకాసురులు

# ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి




## - జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి : సిపిఐ

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, సమగ్రాబివృద్ధే ప్రధాన అజెండాగా జరుగుతున్న ప్రజా పోరాటాల సారధి,భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ, జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ కార్యదర్శి యస్.మనోహర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక బీసీ కాలనీ నందు సిపిఐ బీసీ కాలనీ శాఖ మహాసభ కార్యదర్శి పి.మంజునాథ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్.మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్,జి.రఘునాథ్ తదితరులు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు పార్టీ గ్రామీణస్థాయి నుండి మొదలుకొని మండల,పట్టణ,నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర,జాతీయ మహాసభలు జరుపుకోవడం జరుగుతున్నదని,ఇందులో భాగంగా ఆగస్టు మూడవ తేదీ ఆదివారం బి.కొత్తకోట పట్టణంలో నియోజ కవర్గపు మహాసభ,అలాగే 10,11,12 తేదీలలో మదనపల్లి పట్టణంలో జిల్లా రెండవ మహాసభ,20 నుండి 24 తేదీల వరకు ఒంగోలు పట్టణంలో రాష్ట్ర మహాసభలు,సెప్టెంబర్ 21 నుండి 25 వరకు చండీఘరులో జాతీయ మహాసభలు పెద్దఎత్తున జరుగుతున్నాయని తెలిపారు.ఈ మహాసభలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైనా,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలపైనా చర్చలు జరిపి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిం చడం జరుగుతుందన్నారు.పార్టీ ఆవిర్భవించి నూరు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా జరుగుతున్న ఈ యొక్క మహాసభలు చాలా ప్రాముఖ్యతతో కూడుకున్నవని,ప్రతి కార్యకర్త అహర్నిశలు శ్రమించి జయప్రదం చేయుటకు పూనుకోవాలని,కూటమి ప్రభుత్వం ఎన్నికలముందుఇచ్చిన హామీల అమలు కొరకు పోరాటాలకు శ్రీకారం చుట్టాలన్నారు.అనంతరం బీసీ కాలనీ శాఖకు కార్యదర్శిగా పి.మంజు నాథ్, సహాయ కార్యదర్శిలుగా టి.హరి,జి. మంజునాథ్, జి. విజయ లక్ష్మి లను,కోశాధికారిగా జి.వెంకటరమణను నూతన కమి టీగా ఎన్నుకోవడం జరిగింది.సిపిఐ నాయకులు భాస్కర,వెంకటేష్, రామాం జి, వెంకటలక్ష్మమ్మ,రోజా,మీనా,శంకరమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.



# టి సుండుపల్లిలో పుష్ప అరెస్ట్

**(మొదటి పేజీ తరువాయి)**స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, దీనికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన కోరారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగు తోందని ఆయన తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్ గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం నిఘా ఉంచి, స్మగ్లర్ల కదలికలను పసిగడుతున్నారని తెలిపారు.అటవీ సంపదను రక్షించుకోవడం మనందరి బాధ్యత అని, భావి తరాలకు అందించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ అరెస్టు ఎర్రచందనం స్మగ్లర్లకు ఒక గట్టి హెచ్చరిక అని, భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడకుండా నిరోధించడానికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ముద్దాయి ఆండీ గోవిందన్ ఉమ్మడి కడప జిల్లాలో ఖాజీపేట పీఎస్, దువ్వూరు పీఎస్, మైదుకూరు పీఎస్. టి. సుండుపల్లి మండలాలలో కేసు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అంతర్ రాష్ట్ర స్మగ్లర్ ను అరెస్ట్ చేయడం లో కీలక పాత్ర పోషించిన రాయచోటి డి.ఎస్పి యం.ఆర్.కృష్ణమోహన్, రాయచోటి రూరల్ సీఐ ఎన్ .వరప్రసాద్, సుండుపల్లి ఎస్ఐ యం.శ్రీనివాసులు, రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది, మరియు టి. సుండుపల్లి పోలీసులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. మీడియా సమావేశంలో రాజంపేట ఏఎస్పి మనోజ్ రామనాథ హెగ్డే పాల్గొన్నారు.

## పుష్ప లకు సహకరిస్తున్న వారెవరు?

ఎర్ర చందనం తరలించడం లో రాయచోటి ప్రాంతం, టి.సుండుపల్లి ప్రాంతాలలో స్మగ్లర్లకు సహకరిస్తున్న వారెవరు అని పోలీసులు ఆరా తీస్తున్నారు.గత కొన్నేళ్లు గా టీ.సుండుపల్లి ప్రాంతం స్మగ్లర్లకు అడ్డాగా మారిపోవడంతో స్థానికంగా సహకరిస్తుంది ఎవరో అని ఇప్పటికే పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. దట్టమైన అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉండడం, తిరుపతికి ఈ ప్రాంతం అతి దగ్గరలో ఉండడం, శేషాచల అడవులు విపరీతంగా అందుబాటులో ఉండడంతో గతంలో స్మగ్లింగ్ చేసిన అనుభవం ఉన్న వ్యక్తుల అండదండలతో ప్రస్తుతం తమిళనాడు నుండి అంతర్రాష్ట్ర స్మగ్లర్ యదేచ్ఛగా ఎర్రచందనాన్ని స్మగ్లింగ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మరి చూడాలి వీరికి సహకరిస్తున్న వ్యక్తుల పట్ల పోలీసు వారు ఎలా వ్యవహరిస్తారో,,,







## మతసామరస్యానికి నిదర్శనం మొహరం పండుగ

**(మొదటి పేజీ తరువాయి)** గ్రామస్తులు మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎలా అయితే కృషి చేస్తుందో ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో కలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే మొహరం పండుగ సందర్భంగా పీర్లను దర్శించుకుని , గ్రామస్తులతో ప్రతి వ్యక్తిని ఆత్మీయంగా పలకరిస్తూ పలువురి తెలుగు తమ్ముళ్ల ఇండ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామస్తుల ఆహ్వానం మేరకు విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వీరబల్లి మండలం టిడిపి ముఖ్య నాయకులు ఈడిగపల్లి గ్రామస్తులు మైనార్టీ సోదరులు, మరియు యువత భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.







## కోదండ రామునికి పట్టు వస్త్రాలు సమర్పణ

**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన సిద్ధవటం దిగువపేట గ్రామంలో వెలిసిన శ్రీ కోదండరామయ్య ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగాజరిగాయి గ్రామానికి చెందిన అక్కి శెట్టి, వెంకటరత్నం, ధర్మపత్ని, కృష్ణవేణి, కుటుంబ సభ్యులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా వేద పండితుడు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వామివారికి గణపతి పూజ, పుణ్యాహవచనం, కలిశ స్థాపన, అభిషేకాలు, ప్రత్యేక పూల అలంకరణ, మంగళ హారతి వంటి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు గ్రామానికి చెందిన అకిశెట్టి, వెంకటరత్నం, కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అని పండితుడు శ్రావణ్ కుమార్ తెలిపారు.



## యంగ్ ఇండియా ఫౌండేషన్ సభ్యుడి రక్తదానం

బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న ఓ వృద్ధురాలికి యంగ్ ఇండియా సేవా పౌండేషన్ సభ్యుడు అశోక్ రక్తదానం చేసి అండగా నిలిచాడు. బెంగళూరు నగరంలోని ఎమ్.ఎస్.రామయ్య ఆసుపత్రిలో అనారోగ్యంతో ఓ వృద్ధురాలు వైద్యం చేయించుకుంటోంది.చికిత్స నిమిత్తం ఆ వృద్ధురాలికి రక్తం అవసరం కాగా కుటుంబ సభ్యులు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వారిని సంప్రదించగా సభ్యుడైన అశోక్ రక్తం అందించారు.దీంతో అశోక్ మరియు యంగ్ ఇండియా ఫౌండేషన్ సంస్థకు వృద్ధురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తమ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశ్యమని వెల్లడించారు

## నేటితో అత్యంత వైభవంగా ముగిసిన మొహరం

**పీలేరు మేజర్ న్యూస్:** గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మొహరం ముగియనుంది. ఈ పండుగ 10 దినములు జరిగే యుద్ధ విషాద గాథ కిలావత్ వ్యవస్థను సుస్థిరంగా ఉంచడానిక రాజురీకానికి విరుద్ధంగా హజరత్ ఇమామ్ హసేన్, హజ్ జరత్ ఇమామ్ హుస్సేన్ కరబలా మైదానంలో పది రోజులు పాటు శత్రు సైన్యంపై పోరాడి ప్రాణాలు వదిలారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం పీర్ల చావడి వద్ద గత వారంలో మకాన్ కు సున్నం పూసి విద్యుత్ దీపాలతో అలంకరించి శుక్రవారం రాత్రి గుండానికి నిప్పు పెట్టారు. భక్తులు కోరుకున్న వరాలు నెరవేరిన తర్వాత వారు కొత్త పేర్లను మకానికి బహూకరించారు. పీలేరు మండలంలో బోడుమల్లి వారి పల్లి దొడ్డిపల్లి గ్రామం లోని శివరామపురం లో కూడా పీర్ల పండుగ అత్యంత వైభవంగా జరిగింది. పెద్ద మకాన్ వద్ద నిర్వాహకులు మోదిన్ భాష, నవ్ లాక్, ఇంతియాజ్, విజయవంతం చేశారు.




# సిమెంట్ రోడ్డు శంకుస్థాపనలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలంలో గ్రామీణ అభివృద్ధికి మరో మెట్టు బోటుమీదపల్లి కాకర్లవారిపల్లి సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన నిర్వహించిన ముక్కారూపానంద రెడ్డి, అరవ శ్రీధర్, యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి, బోటుమీదపల్లి మరియు కాకర్లవారిపల్లి గ్రామాల మధ్య రూ.60 లక్షల రూపాయలు నిధులతో నూతన సీసీ రోడ్డు, గ్రావెల్ రోడ్ కు శంకుస్థాపన కార్యక్రమం రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి చేతుల మీద ఎంతో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి లిప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ , యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు భారీగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ సారథ్యంలో రైల్వే కోడూరు అభివృద్ధి పథంలో నడుస్తోందని ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ "గ్రామీణ అభివృద్ధే మా ప్రభుత్వ ధ్యేయం. ఈ రోడ్డు నిర్మాణంతో రైతులు, విద్యార్థులు, మహిళలు ప్రయాణంలో ఎదుర్కొంటున్న సమస్యలు తీరతాయి. ప్రజలు అడుగుతున్న ప్రతీ అవసరాన్ని పరిష్కరించడమే మా కర్తవ్యం. ఈ రహదారి పూర్తి కావడం ద్వారా ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నాము." అని పేర్కొన్నారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ఓబులువారిపల్లి మండలం బోటుమీదపల్లి – కాకర్లవారిపల్లి మధ్య రహదారి నిర్మాణం ఎంతోకాలంగా ప్రజలు కోరుకుంటున్న అవసరం. ఇప్పుడు ఈ రోడ్డు ద్వారా వారు మార్కెట్, పాఠశాలలు, ఆసుపత్రులకు సులభంగా చేరుకోవచ్చు. రాబోయే రోజులలో ప్రజల కోసం కూటమి ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనుంది."అని తెలిపారు. ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పల్లెటూర్ల అభివృద్ధి కోసం జరుగుతున్న కార్యక్రమాలు ఎంతో హర్షించదగినవి. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి అభివృద్ధికి ప్రభుత్వం బాటలు వేస్తోంది అని అన్నారు.

# బుడగజంగ కులాన్ని ప్రభుత్వ రికార్డులలో నమోదు చేయాలి

### - బుడగజంగ సంక్షేమ సంఘం విజ్ఞప్తి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** బుడగజంగ కులాన్ని ప్రభుత్వ రికార్డులలో తొలగించినందుకు నిరస నగా, బుడగజంగ సంక్షేమ సంఘం బి.కొత్తకోట ఏరియా కమిటీ మరియు సిపిఐ బీసీ కాలనీ శాఖల ఆధ్వర్యంలో శనివారం స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్,ఏఐటియుసి మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.తంబయ్యశెట్టి, జి.రఘునాథ్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పి.నారాయణస్వామిలు ధర్నాలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని బుడగజంగ కులాన్ని ఎస్సీల జాబితాలో చేర్చాలని సుదీర్ఘకాలంపాటు రాష్ట్రవ్యాప్తంగా అనేకసార్లు ఆందోళనలు చేసి పాలకులకు విన్నవించారని,అలాగే 2018 సంవత్సరంలో విజయవాడలో జరిగిన బుడగజంగ కులస్తుల రాష్ట్ర మహాసభకు స్వయానా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై మహాసభలోనే వారికి ఎస్సీలలో చేర్చుతామని హామీ ఇచ్చారన్నారు.అలాగే అప్పటి ప్రతిపక్ష నాయకుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర సందర్భంగా కూడా పలు ప్రాంతాలలో బుడగజంగ కులస్తులు ఆయనకు కూడా విన్నవించుకున్నారని అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ సర్కార్ కూడా వీరిని పట్టించుకోకుండా కమిటీల పేరుతో కాలయాపన చేసిందన్నారు.ప్రస్తుత రాష్ట్ర కూటమి సర్కార్ గత మార్చి నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీరిని ఎస్సీ- ఏ లోకి చేర్చాలని తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టి ఆమోదించారని,అయితే అప్పటివరకు ఓసీల జాబితాలో ఉన్న బుడగజంగ కులం ఇప్పుడు ప్రభుత్వ రికార్డులోనే లేకుండా పోయిందని ఆవేదన చెందారు.దీని మూలంగా పిల్లలను స్కూలు నందు చేర్చేందుకు,ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసేందుకు వీరికి కుల ధృవీకరణ పత్రం అవసరం ఉన్నదని,ఆన్ లైనులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.వెంటనే బుడగజంగ కులాన్ని ప్రభుత్వ రికార్డులందు నమోదు చేసి నిరుపేదలైన వీరిని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం మండల తహసిల్దార్ ఏ.బాబాజాన్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పి.మంజునాథ్,టి.హరి, జి.మంజునాథ్, భాస్కర, వెంకటేష్, రామాంజి, వెంకటలక్ష్మమ్మ, రోజా, శంకరమ్మ,మీనా మరియు బుడగజంగ కులస్తులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ ఎన్నారై కువైట్ ఆధ్వర్యంలో వంగవీటి రంగా జయంతోత్సవాలు

**రైల్వేకోడూరు, మేజర్ న్యూస్:** కువైట్ దేశంలో జనసేన పార్టీ కువైట్ అధ్యక్షులు ఎర్రం శెట్టి హరిబాబు రాయల్ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కుల మత పార్టీలకతీతంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో హరిబాబు రాయల్ మాట్లాడుతూ పేదల పక్షపాతి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు కువైట్ దేశంలో జరపడం చాలా ఆనందదాయకంగా ఉందని ఆయన ఒక వర్గానికే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు అండదండగా ఉంటూ బెజవాడ బెబ్బులి గా పేరు ప్రఖ్యాతలు గడించిన ఖ్యాతి ఆయనకు మాత్రమే సొంతమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కువైట్ కార్యవర్గ సభ్యులు గ్రంధి ప్రసాద్ రాయల్, పవన్ ఉప్పుటూరు, గుంటిపల్లి గురేష్ రాయల్, అద్దేపల్లి పృధ్వీరాజ్, తోట చంగల్ రాయుడు, బల్లేపల్లి శ్రీనివాస్, గంటా రమేష్, సిరిశెట్టి మల్లికార్జున రాయల్, ఎర్రం శెట్టి నీలకంఠ రాయల్, దాసరి పృధ్వీరాజ్, అక్కిశెట్టి రాదే, మోదుగుల ప్రసాద్, సుబ్బిగారి నాగేంద్ర, చవ్వాకుల శేఖర్ పవన్, గంట కృష్ణ, శెట్టిపల్లి ప్రసాద్, చోళ రాజు ప్రవీణ్ రాజు, రోళ్ల నరసింహ మరియు ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పిల్లలను పనులకు,బిక్షాటనకు పంపితే చట్టరీత్యా నేరం

– సంచార ప్రజలకు అవగాహన కల్పించిన సిడిపిఓ నాగవేణి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా మదనపల్లి చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో చైల్డ్ బెగ్గింగ్ మరియు చైల్డ్ లేబర్ పైన చైల్డ్ లైన్ డిపార్ట్మెంట్లతో కలిసి స్థానిక అమ్మ చెరువుమిట్ట వద్ద నివాసం ఉంటున్న సంచార ప్రజల గుడారాల దగ్గరికి వెళ్లి శనివారం వారితో మాట్లాడడం జరిగిందని సిడిపిఓ నాగవేణి తెలిపారు.ఇందులో భాగంగా వారు స్పందిస్తూ తాము వినుకొండ మండలం గుంటూరుకు చెందిన వారుగా చెప్పారని తెలిపారు.చిన్న పిల్లలని చదివించాలని,బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని,అలాగే 0 నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని ఆమె సూచించారు.పిల్లలను పనికి,బిక్షాటనకు గాని పంపితే చట్టరీత్యా నేరమని కౌన్సిలింగ్ ఇచ్చారు.అ ప్రాంతంలో ఉన్న ప్రజలను గుర్తించడానికి అంగన్వాడీ మరియు సచివాలయం సిబ్బందితో సర్వే చేయాలని ఆదేశించారు.ఈ విషయంతో సంబంధిత శాఖలతో కలసి సమన్వయం చేసుకొని పనిచేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలోఏఎల్ఎస్‌సిఓ వెంకట రామయ్య, మదనపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఇర్ఫాన్,మదనపల్లి ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,మదనపల్లి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది,ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట రవికుమార్,సోషల్‌వర్కర్ లావణ్య,అవుట్ రీచ్ వర్కర్ సురేష్,సిఆర్పీలు సదాశివరెడ్డి,లక్ష్మిదేవి,ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్వేతలు పాల్గొన్నారు.

# మదనపల్లెలో జహా యువసేన క్రికెట్ టోర్నీ ప్రారంభం

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని కదిరి రోడ్డు,టిప్పు సుల్తాన్ మైదానం నందు శనివారం జహా యువసేన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరు కాగా టోర్నీ నిర్వాహకులు,టిడిపి నాయకులు మండిపల్లి మధుసూదన్ రెడ్డి,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,రెడ్డి రాయల్,చల్లా చలపతి,మోహన్ రెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం,బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు తదితరులు శాలువా పూలమాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలలో యువతను ప్రోత్సహించడానికి టిడిపి నాయకులు ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు.ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు,సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు.క్రీడల్లోక్రీడాస్ఫూర్తిఎంతోముఖ్యమన్నారు. క్రీడారంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన వెల్లడించారు. అంతకుముందు పలువురు బౌలింగ్ చేయగా అద్భుతమైన షాట్లతో ఎమ్మెల్యేజహాఅలరించారు.కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గంగారపురామ్మూర్తినాయుడు,తమ్మిశెట్టిరామకృష్ణ,జంగాల వెంకట రమణ,నాదెళ్లశివన్న,బెల్లెరెడ్డిప్రసాద్,డి.రమేష్‌రెడ్డి,సురేంద్ర రెడ్డి,బాలమాలిశేఖర్,శివాజీరాయల్‌టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులను పట్టించుకోని చంద్రబాబు

రాష్ట్రంలో వ్యవసాయానికి సాయం ఏది – వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మామిడి రైతుల గిట్టుబాటు ధరపై కేంద్రం దృష్టికి ఎందుకు తీసుకు వెళ్ళలేదని వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్ పేర్కొన్నారు. శనివారం నాడు మీడియా సమావేశంలో కర్ణాటకలో ఒక్క లేఖ వల్ల మామిడి పంటకు గిట్టుబాటు ధర వచ్చిందన్నారు.మరి మన రాష్ట్రంలో ఇంతమంది ఎంపీలు ఉన్న రైతులపై ఎందుకు చిన్నచూపు చూసున్నారన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఎందుకు ఆదుకోవాలని ఆలోచన రావడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రశ్నించారు. ఎంతసేపు వ్యవసాయం దండగనే అంటాడు తప్ప వ్యవసాయం చేస్తేనే 4 వేళ్ళు నోట్లోకి వెళ్తాయి మన కడుపు నిండుతుందని ఈ ఆలోచన ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా బాబు కలగజేసుకొని రాష్ట్ర రైతులని ఆదు కోకపోతే రాష్ట్ర రైతాంగం మొత్తం ఏకమై చంద్రబాబు నాయుడుకి సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతారన్నారు. బాబు అధికా రంలోకి వచ్చిన అనంతరం పాడి రైతుల పాల రేట్లు తగ్గించే వారి కడుపు కొట్టారన్నారు. ఆ తర్వాత పొగాకు రైతులు, పసుపు రైతులు, మిర్చి రైతులు, వరి రైతులను అధోగతి పాలు చేశారన్నారు. ఏరువాక దాటిపోతున్న ఇంతవరకు రైతులకు విత్తనాలు గాని ఎరువులు గాని ఇవ్వాలని ఆలోచన లేదన్నారు. రైతు భరోసా ఇస్తా అని చెప్పి కాలయాపన చేస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఐదేళ్ల పాలనలో వ్యవసాయం పండగల సాగిందని, ఆ తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతు కాలర్ ఎగరేసి తిరిగారన్నారు. కానీ ఈరోజు కూటమి ప్రభుత్వం వచ్చాక రైతు బతకాల చావాలా మధ్య కొట్టుమిట్టడుతున్నా డన్నారు. ఇకనైనా బాబు రాష్ట్ర రైతులను కనికరించి మామిడి రైతులను కర్ణాటక రాష్ట్రం మాదిరి 16 రూపాయలతో ప్రభుత్వమే కొనుగోలు చేసి మామిడి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నాయకులు జానం రవీంద్ర యాదవ్. సంజీవయ్య. హజరత్ ఖాదర్ వలీ. క్రిష్ నవాజ్ భాష. పలువురు పాల్గొన్నారు.

# రామాలయానికి 50 వేలు వితరణ



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** సంబేపల్లి గ్రామం అంబేద్కర్ నగర్ లో నూతనంగా నిర్మాణ మైన కోదండ రామాలయానికి ఎన్నారై భూషణం శశిభూషణం రాజు 50000 రూపాయలు విరాళంగా ప్రకటించారు. శనివారం 50000 రూపాయల నగదును ఆలయ నిర్వహకుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు దాత శశిభూషణం రాజు దంపతులనుఘనంగా సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్నారై మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం పెంపొందితోందన్నారు. గ్రామీణ ప్రాంతాల లోనూ ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వం చొరవతో పాటుదాతలసహకారం తో ఆలయా లు నిర్మించడం గొప్ప విశేషం అన్నారు. మాజీ సర్పంచ్ గోపాల్, సుబ్బరాజు దంపతులు, రెడ్డన్న రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిత్య పూజ స్వామి హుండీ లెక్కింపు : ఇన్చార్జి ఈవో శ్రీధర్



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని వంతాటి పల్లె గ్రామం లంకమల అభయారణ్యంలో వెలిసిన శ్రీ నిత్యపూజేశ్వర దేవస్థానం హుండీ లెక్కింపు జూలై7, తేదీ ఉదయం 10 గంటలకు నిత్యపూజేశ్వర స్వామి ఆలయంలో లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఇన్చార్జి ఈవో శ్రీధర్ శనివారం తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొనాలని ఆయన తెలిపారు.

## శ్రీ భుజంగేశ్వర దేవాలయంలో భువనేశ్వరి దేవికి పూజలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణ నడిబొడ్డున వెలసివున్న ఉన్నభుజంగేశ్వర స్వామి ఆలయంలో భువనేశ్వరి దేవి అమ్మవారికి శుక్రవారం భక్తులు రాహుకాల పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి మండలంలోని ప్రజానీకం తండోపదండాలుగా అమ్మవారిని దర్శించుకోనుటకు విరివిగా భక్తులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు యోగీశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా వివిధ పూలలతో అలంకరించారు. అనంతరం తీర్థప్రసాదాలును భక్తులకు అంద జేశారు.

## సిఎస్ఈగా పని చేస్తున్న యల్లటూరు సుబ్రహ్మణ్యంకు ఉత్తమ సేవా ప్రశంసాపత్రం






**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలంలో పాస్పోర్ట్ సేవలకు గాను ఏపీలో రైల్వేకోడూరు పోస్ట్ ఆఫీస్‌లో పాస్పోర్ట్ సేవాకేంద్రంలో సిఎస్ఈగా పనిచేస్తున్న యల్లటూరు సుబ్రహ్మణ్యంకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను స్టేట్ ఫస్ట్ వచ్చినందుకు విజయవాడ రీజనల్ పాస్పోర్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో రైల్వే డిఆర్ఎం నరేంద్ర పాటిల్ ద్వారా అవార్డు తీస్కోవడం జరిగింది. ఈ అవకాశం ఇచ్చిన మా పోస్టల్ ఎస్పికి మరియు ఏఎస్పికి మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు మరియు రీజనల్ పాస్పోర్ట్ ఆఫీసర్ శివ హర్ష కి ప్రత్యేక ధన్యవాదములు

## ఇస్లామిక్ ఉగ్రవాదుల యొక్క మూలాలపై సమగ్ర విచారణ జరిపించాలి




- 20 సంవత్సరాల నుండి నిందితులకు సహకరించిన వారందరిపైన సమగ్ర విచారణ జరిపించాలి
- ఇప్పటికే 200 మందిని స్లీపర్ సెల్స్ ఇస్లామిక్ ఉగ్రవాదులుగా తయారు చేసుంటారు అని వినికిడి
- పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ జిల్లాకేంద్రం రాయచోటిలో ఇటీవల అరెస్టు అయిన ఇస్లామిక్ ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధికి మరియు మహమ్మద్ అలీ యొక్క మూలాలపై జిల్లా పోలీసు యంత్రాంగం దృష్టి సారించాలని. అరెస్టు కాబడిన ఇస్లామిక్ ఉగ్రవాదులు మరింత మంది స్లీపర్ సెల్స్ ఇస్లామిక్ ఉగ్రవాదులను తయారు చేసి ఉంటారని వీరి మూలాల పై సోధించాలని డిమాండ్ చేసింది.మత విద్వేషాలు నూరిపోసి సంఘవిద్రోహులుగా మార్చిఉండవచునని బిజెపి అనుమానిస్తోంది.భారత దేశాని అస్థిరపరిచే వ్యూహంలో భాగమే ఈ స్లీపర్ సెల్స్ ఉద్దేశమని,దొరికిన ఇస్లామిక్ తీవ్రవాదులు ఆషామాషీ వ్యక్తులు కాదు అని వీరి గత చరిత్ర బట్టి తెలుస్తున్నది.సాధారణ వ్యక్తులుగా మసులుకుంటూ తమ కార్యాచరణ ను నిరాటంకంగా కొనసాగిస్తున్న వీరికి స్థానికంగా సహాయ సహకారాలు లేకుండా 30సంవత్సరాలుగా వీరి కార్య కలాపాలు నిర్వహించుకోవడం అసాధ్యమని. సందేహించాల్సి వస్తున్నది అని అన్నారు.అకారణంగా గతం లో జిల్లాలో హిందూ సంస్థల కార్యకర్తల పై లాఠీ ఛార్జీ చేసే ఉత్సాహం ప్రదర్శించిన జిల్లా పోలీసులు, జిల్లాపోలీసు అధికారులు.జిల్లాలోఇస్లామిక్ తీవ్రవాదం పై కూడా అదేరితిన చర్యలు తీసుకుంటే ప్రజలు హర్షిస్తారని, రాయచోటి ఘటన ను దృష్టి లో ఉంచుకునిఇస్లామిక్ స్లీపర్ సెల్స్ ను శోధించి అరెస్టు చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది- ఐసిస్, అలూమా ఒకే రకమైన భావజాలం కలిగి ఉన్న సంస్థల నుంచి వచ్చిన వ్యక్తులు వీరు వీరి వద్ద దాదాపు 50 ఐఈడీలు తయారు చేసే సామగ్రి స్వాధీనం చూసుకోవడం అంటే సాధారణ విషయం కాదు వీరికి స్థానికంగా వ్యక్తులు ఎంతోమంది సహకరించెంటనే ఇది సాధ్యపడుతుంది వీరి ఈ సహకరించిన వారికిని మరియు వీరు వల్ల ప్రేరేపిత పొందిన వారందరినీ లోతైన విచారణ జరిపించి వారందరినీ శిక్షించాలని భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు జరగకుండా బయట వ్యక్తులు ఎవరు వస్తున్నారు ప్రజలు కూడా గమనించాలని బిజెపి సూచిస్తుంది ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి యన్ గిరీష్ మండల ఉపాధ్యక్షులు రేణు ప్రసాద్ రాజు బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన టమోటా ధరలు : ఆనందపడుతున్నరైతులు

**కలకడ,మేజర్న్యూస్ :** 15 కిలోల టమోటో బాక్స్ టమోటా ధర 300 రూపాయల నుంచి 450 రూపాయల వరకు టమోటా ధర పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు సం వత్సరంక్రితం టమోటా ధరలు పతనము అయ్యి 15 కిలోల టమోటా బాక్సు 50 రూపాయల నుంచి 100 రూపాయలు పలుకుతున్న టమోటో శుక్ర,శనివారాలలో 300 నుంచి 450 రూపాయల వరకు 15 కిలోల బాక్స్ పెరగడం అనేది చాలా ఆనందకరంగా ఉందని పలు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఒక ఎకరానికి 2 లక్షల 50 వేల నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతున్నదని గిట్టుబాటు ధర లేక టమోటా రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని శుక్ర శనివారాల నుంచి టమోటో ధర 350 నుంచి 400 రూపాయల పలకడం అనేది చాలా ఆనందంగా ఉందని పెట్టిన పెట్టుబడి వచ్చే అవకాశం ఉందని ఆనందం వ్యక్తం




చేశారు. దాదాపు సంవత్సరం నుంచి నష్ట పోయినటువంటి రైతులు ఈ సంవత్సరం పంట లో కనీసం గిట్టుబాటు ధర రావడం చాలా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.టమోటామొక్క నాటిన అప్పటినుంచి దానికి రెండు సార్లు తవ్వకాలు తరువాత కట్టి నాటడం రెండు నుంచి మూడు సార్లు పూరి కట్టడం వంటి ఖర్చులతో డ్రిప్ ఎరువులు పిచికారీలు చేయడం ద్వారా ప్రతి ఎకరానికి 2.50 లక్షల నుంచి మూడు లక్షల వరకు ఖర్చుఅవుతుందని. దాదాపు సంవత్సరం నుంచి గిట్టుబాటు ధరలులేక రైతులు చాలా నష్టపోయారని రెండు రోజుల నుంచి టమోటా ధర 300 నుంచి 450 పలకడం చాలా ఆనందంగా ఉందని రైతుల ఆనందం వ్యక్తం చేశారు ఇతర రాష్ట్రాలలో టమోటోను విరివిగావాడుతారని అక్కడ ఏదైనా విపత్తులు జరిగితే విరివిగా కొంటారని దానివల్ల ధరల పెరిగేఅవకాశంఉంటుందనికలకడ, గుర్రం కొండ, చిన్నమండెం, తదితర మండలాలలో ప్రతిమండలానికి30నుంచి40 వేల ఎకరాలు పండిస్తారని గిట్టుబాటు ధర లేకపోతే రైతులుఆత్మహత్యచేసుకునేపరిస్థితులు ఉన్నాయని రైతులకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## పీలేరులో గణనీయంగా పెరిగిన మద్యం విక్రయాలు



**పీలేరు, మేజర్న్యూస్:** పీలేరు ఎక్సైంజ్ పరిధిలో ఉన్నటువంటి మద్యం దుకాణాలలో సిఐ సుబ్బారెడ్డి చొరవతో మద్యం దుకాణాలలోవిక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఇతను ఇక్కడ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు జరిపి వాటిని అరికట్టారు. ఈ సర్కిల్ పరిధిలో పీలేరు కలకడ, కె.వి పల్లి మండలాలుఉన్నాయి.కె.వి పల్లి మండలంలో దాదాపు అడవి ప్రాంతం కొండలు గుట్టలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రాంతాలలో నాటు సారా తయారీ చేసి రాయచోటి తదితర ప్రాంతాలకుతరలించేవారు.గత ప్రభుత్వంలో మద్యం దుకాణాలు మండలాలకు దూరంగా పెట్టడంతో మందుబాబులు కొనుగోలు చేయలేకపోయేవారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్యం దుకాణాలు విక్రయాల సరళి సరలీకృతం చేశారు మూడు మండలలోని గ్రామాలతో పాటు అడవి ప్రాంతాలు గుట్టలు, కొండలు తిరిగి నాటు సారా తయారీని అరికట్టారు గ్రామంలో మండలకేంద్రంలోనాటుసారా అమ్మకాలదారులను కట్టడి చేశారు.నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం అమ్మక దుకాణదారులకు దారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు దీనికి తోడు కూటమి ప్రభుత్వం నాటు సారా నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేస్తున్నది పీలేరు పరిధిలోమూడు తండాలో కెవి పల్లెల్లో జిల్లేడు మంద తండా కలకడలో రెండు తండాలు ఉన్నాయి .నాటు సారా తయారీ నిర్మూలనకు ఈ తండాలో నాటు సారా నిషేధం విధించడంతోపాటు రాయచోటి, కడప జిల్లాలకు సంబంధించిన అధికారులు వచ్చి వీరికి విరివిగా కౌన్సిలింగ్ ఇవ్వడంతోసభలునిర్వహించడంతో పీలేరులో ఆరు కలకడలో రెండు కె.వి పల్లి లో ఒకటి మద్యం దుకాణం ఉన్నందువల్ల మద్యం విక్రియాలు గణనీయంగా పెరిగాయి.

## ముమ్మరంగా ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమం



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్:** తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయితీలో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు డేరంగుల చంద్ర ఆధ్వర్యంలో సుపరిపాలన కు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ప్రతి గడపలో మహిళలను పెన్షన్, గ్యాస్, తల్లికి వందనం, పథకాలు అందుతున్నాయా లేదా ప్రశ్నిస్తూ అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15న మహిళలకు ఫ్రీ బస్ సర్వీస్, సూపర్ సిక్స్ తో పాటు సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందని సీ.ఎం చంద్రబాబు, జయ చంద్రారెడ్డి నాయకత్వాలను బలపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బిసి కో కన్వీనర్ సోమశేఖర్, యువ నేత జగదీష్, రమణారెడ్డి, మీసాల భాస్కర్ నాయుడు, జయరాం రెడ్డి, భాస్కర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# కలసి కట్టుగా పని చేయాలి

**ఒంటిమిట్ట,మేజర్న్యూస్ :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీలో కుటుంబ సాధికార సారధుల పేరట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టిందని రాజంపేట నియోజకవర్గం రెగ్యులర్ అబ్జర్వర్ చిట్టిబాబు అన్నారు. మండల కేంద్రమైన ఒంటిమిట్ట మయూర గార్డెన్స్ నందు శనివారం ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అందరికీ సమన్యాయం ఉంటుందని, ఒకరు పెద్ద ఒకరు చిన్న కాదని అన్నారు. సమన్వయంగా వ్యవహరించి సమావేశాన్ని విజయవంతం చేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి 25 కుటుంబాలకు ఈ సాధికార సారధులు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తారన్నారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇన్చార్జి అందరినీ కుటుంబ సాధికార సారదులుగా పిలుస్తారని తెలిపారు. సాధికార సారదులుగా మహిళలకు సమ ప్రాధాన్యం ఇస్తామని అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించాలన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారధులు పని చేస్తారని అన్నారు. పార్టీలో ఉన్న సెక్షను ఇన్చార్జులు అందరినీ కుటుంబ సాధికార సారదులుగా పిలుస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకే ఈ విభాగం పని చేస్తుందని పేర్కొన్నారు. 25 వేల ఓట్లకు ఓ క్లస్టర్ గా తీసుకుంటామని, 5వేల ఓట్లకు ఒక యూనిట్ గా నిర్ణయిస్తామని తెలిపారు. 50 నుంచి 100 ఓట్ల కోసం ఓ కుటుంబ సాధికార సారధిగా నియమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఒంటిమిట్ట మండలంలోని టిడిపి నేతలు అందరూ కలిసికట్టుగా పనిచేసే పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి కేసీసీలో ప్రాధాన్యత లభించడం జరుగుతుందని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు అన్నారు. సమావేశానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు అడిగిన ప్రశ్నలకు అబ్జర్వర్ చిట్టిబాబు కూలంకుషంగా ప్రతి విషయాన్ని వివరించారు. సమావేశానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, మండల అబ్జర్వర్ ఈశ్వరప్ప, టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి యూనిటీ ఇన్చార్జ్ కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి, బొడ్డే రమణ ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం
6 జూలై 2025

# పేద వైద్యవిద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

– వైద్య కళాశాలలను నిర్వహించలేమనడం సిగ్గుచేటు – వైసీపీ స్టూడెంట్ వింగ్ స్టేట్ జాయింట్ సెక్రటరీ హేమంత్ కుమార్ విమర్శలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య విద్యార్థుల జీవితాలతోకూటమిసర్కార్చెలగాటమాడుతోందని, నూతన వైద్య కళాశాలలను నిర్వహించలేమనడం సిగ్గుచేటని వైసీపీ స్టూడెంట్ వింగ్ స్టేట్ జాయింట్ సెక్రటరీ హేమంత్ కుమార్ విమర్శించారు.శనివారం వైకాపా మదనపల్లె నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆదేశాల మేరకు స్థానిక వైసీపీ కార్యాలయం నందు నిమ్మనపల్లె మండల విద్యార్థి సంఘం నాయకుడు ప్రశాంత్,ఖాదర్ వలి,బాబి,రెడ్డి ప్రశాంత్,రేవంత్ తదితరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హేమంత్ కుమార్ మాట్లాడుతూ పీపీపీ విధానం వైద్య కళాశాలల్లో అమలు చేయడం వలన కొన్ని వందల మంది మెరిట్ విద్యార్థులకు ఎంబిబిస్ విద్య దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెడికల్ కళాశాలను 100% ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని తొలుత విద్యార్థులకు హామీ ఇచ్చారని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారాయణ మెడికల్ కళాశాల వంటి ప్రైవేటు విద్యాసంస్థలకు దోచి పెట్టేందుకే పీపీపీ విధానాన్ని తీసుకువచ్చిందన్నారు.ఫలితంగా వైద్య కళాశాలలు పూర్తిగా కార్పొరేట్ శక్తుల పరమై రాష్ట్రంలో పేద మెరిట్ విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య కలగానే మిగిలిపోతుందన్నారు.ప్రభుత్వ కళాశాలలు ఏర్పడితే కొన్నివందల పడకలతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రి కూడా ఏర్పడుతుంది.తద్వారా లక్షల మంది పేదవర్గాల ప్రజలకు ఉచిత వైద్యంఅందుతుంది.అయితే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మేము నడపలేమని వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ ప్రకటించిన నేపథ్యంలో అటు పేద విద్యార్థులు వైద్య విద్యకు,ఇటు పేద ప్రజలు వైద్య సేవకు దూరమవుతున్నారు. విలువైన ప్రజాధనం,ప్రభుత్వ ఆస్తులను నిలువు దోపిడి చేయడం కోసమే కూటమి ప్రభుత్వం పీపీపీ స్కీమ్ పేరిట భారీ స్కామ్కు శ్రీకారం చుట్టింది.ప్రభుత్వ,ప్రైవేట్ భాగస్వామ్యమంటూ ప్రభుత్వ సంస్థలను తనవారికి కారుచౌకగా తెగనమ్మే కుట్రకు తెరతీసిందన్నారు.ఈ కుట్రలో అనేకమంది ప్రజాప్రతి నిధులు,మంత్రులు సైతం భాగస్వాములనేది బహిరంగ రహస్యమేనని ఆయన విమర్శించారు.ఇంకో విచిత్రం ఏమిటంటే పులివెందుల, మార్కాపురం,మదనపల్లె,పాడేరు,ఆదోని వైద్య కళాశాలలు 750 సీట్లతో ప్రారం భించడానికి సిద్ధంగా ఉన్నా కూడా కూటమి ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్కు ఆ సీట్లను రద్దు చేయమని లేఖ రాయడం విడ్డూరంగా ఉందన్నారు.ఊరందరిదీ ఒక దారి అయితే ఉలిపికట్టెది ఇంకోదారి అన్న చందంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా మాకు మెడికల్ సీట్లు పెంచమని అడుగుతుంటే,ఏపీలో మాత్రం అందుకు విరుద్ధంగా మాకు మెడికల్ సీట్లు వద్దు, దయచేసి వాటిని వెనక్కి తీసుకోండని స్వయంగా కూటమి ప్రభుత్వం కేంద్రానికిలేఖరాయడంశోచనీయమన్నారు.ఇక నిర్మాణంలో ఉన్న పిడుగురాళ్ల,పెనుకొండ, పాలకొల్లు, నర్సీపట్నం, పార్వతి పురం, బాపట్ల,అమలా పురం కళాశాలలన్నీ కూటమి ప్రభుత్వం నిర్ణయం వలన 1800 ఎంబీబీఎస్ సీట్ల వరకు మన విద్యార్థులు నష్టపో యారని, అదేమని అడిగితే దేశంలోని అనేక రాష్ట్రాల్లో పీపీపీ విధానం అమలౌతుందికదాఅని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా తెలివితక్కువగా మాట్లాడు తున్నారని ఆరోపించారు.కేవలంభూములుమాత్రమేలీజుకిఇచ్చి ప్రైవేట్ ద్వారా కళాశాలలు నెలకొల్పేలాఆయా ప్రభుత్వాలు చర్యలు చేపట్టారన్నారు. దానికి పూర్తి విరుద్ధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రిచంద్రబాబుమాత్రం80%నిర్మించబడ్డ కళాశాలలను,చిన్నచిన్నసదుపాయాలుకల్పిస్తే ఎంబిబిఎస్ తరగతులను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న కళాశాలలను ప్రైవేట్వ్యక్తులకుదారాదత్తంచేయడానికి కుట్రపన్ను తున్నార న్నారు.పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే విధానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## రాష్ట్రీయ సమరసత సంగధాన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా నగిరిపాటి సంతోష్ కుమార్



**రైల్వేకోడూరు మేజర్న్యూస్** : చిట్వేలులో రాష్ట్రీయ సమరసత సంగధాన్ సమావేశంలో భాగంగా నగిరిపాటి సంతోష్ కుమార్ ని రాష్ట్రీయ సమరసత సంగధాన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు రాజా సింగ్ చంద్రవంశీ చేతుల మీదుగా పదవీ పత్రం అందుకోవడం జరిగింది అందులో భాగంగా కుంభకోణం సాయి ఆచారిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నిర్మలానంద లక్ష్మిని , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా మరియు కామిశెట్టి లక్ష్మిని అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు జగదబి ప్రసాద్ రాజుని కడప జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది.

## యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ విద్యార్థులకు ఓ అద్భుత అవకాశం

– బి.టీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి




**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మదనపల్లి బి.టి.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యూత్ఫర్సోషల్ ఇంపాక్ట్ (వైఎస్ఎఫ్ఐ)పైన శనివారం అవగా హన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి మాట్లాడుతూ యువతను ఎంటర్ప్రెన్యూర్లుగా తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గొప్ప ధ్యేయంతో ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.అనంతరం కళాశాల అధ్యాపకుడు డాక్టర్ డి.శ్రీనివాసులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు వైఎస్ఎఫ్ఐలో రిజిస్ట్రేషన్ చేసుకుని,ఈ ప్రోగ్రాంలోని ఆరు మాడ్యూల్స్ను పూర్తి చేసి,తమలోని సృజన శక్తితో వినూత్నమైన ప్రాజెక్టులను తయారుచేసి,ప్రభుత్వానికి పంపి,ఆర్థిక సహాయం పొంది,స్టార్టపులను ప్రారంభించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,కళాశాల అధ్యాపకులు డాక్టర్ శైలజ సి.ఎస్,డాక్టర్ జి.చిన్నారెడ్డిలు వైఎస్ఎఫ్ఐ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు.

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

– స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి – సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు




**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించు కోవాలని సీపీఐ రాష్టసమితి పిలుపుమేరకు శనివారం మదనపల్లి ఎస్పిడిసిఎల్ కార్యాలయం ముందు సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్బంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15.485 కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపిందని,కూటమి ప్రభుత్వం గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించే ప్రయత్నం ముమ్మరంగా జరుగుతోందన్నారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీల పెంపును తీవ్రంగా వ్యతిరేకించా రని,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రజలు అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని పిలుపు నిచ్చారని,అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారని, టిడిపి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని,అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఇచ్చిన హామీలను మరచిపోయి,గడచినఏడాదికాలంలో4సార్లువిద్యుత్ చార్జీల పెంచారన్నారు. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ఇప్పుడు సిద్ధమయ్యారని,గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందని,ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్ష కూడా చేయలేదని,కేంద్రం ముందు కనీసం నోరు కూడా మెదపడం లేదన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలుతగ్గించాలని,స్మార్ట్మీటర్ల ఏర్పాటును ఉపసంహరిం చుకోవాలని, అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ,మదనపల్లినియోజకవర్గకార్యదర్శికె.మురళి, తిరుమలప్ప, దేవా,ముబారక్,రాధ,వాసు,సాంబ శివ నాయక్ పాల్గొన్నారు.

## ప్రజలపై విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం తగ్గించాలి

– సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో నాలుగుసార్లు కరెంటు చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలపై మోపిన 15,485 కోట్ల భారాన్ని వెంటనే తగ్గించాలని సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని,అదానితో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలనే డిమాండ్స్ మీద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జ్యోతి చౌక్ నందు నిరసన ప్రదర్శననిర్వహించారు. డిమాండ్లతో కూడిన బ్యానర్,ప్లే కార్డులను ప్రదర్శిస్తూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు ఎస్.మనోహర్ రెడ్డి,యస్.బషీర్ ఖాన్,జి.రఘునాథ్ తదితరులు ప్రసంగించారు.ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు మేము అధికారంలోకి వస్తే జగన్ సర్కార్ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని,స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని హామీలు ఇచ్చారని,తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదికి నాలుగుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపారన్నారు.ఏరు దాటెంత వరకు ఓడ మల్లన్న – ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న చందంగా ప్రజలకు మోసంచేశారని విమర్శించారు.జగన్ సర్కారు ఏర్పాటు చేసే విద్యుత్ మీటర్లను పగలగొట్టండని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చిన నారా లోకేష్ ఇప్పుడు అవే మీటర్లను గృహాలకు, షాపులకు ఏర్పాటు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే కాళ కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. వెంటనే కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఉపసంహరి ంచుకోవాలని డిమాండ్చేశారు.సిపిఐనాయకులు ఎం.అశ్రఫ్ అల్లీ,జి.నారాయణ స్వామి, పి.మంజునాథ్,పి.రామచంద్ర,హబీబ్, మనోహర్ ,జి. మంజునాథ్, టి.హరి,భాస్కర, రియాజ్, షఫీ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మామిడి రైతులని ఆదుకోండి



మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు మండలం మైసూరువారిపల్లి పంచాయతి నందు ఉన్న మాంగో యార్డ్ ను సందర్శించి అక్కడ ఉన్న రైతులు,వ్యాపారస్థులతో మాట్లాడి అనంతరం పత్రిక విలేకర్లతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యాపార రంగమే పూర్తిగా దివాలా తీసే పరిస్థితికి వచ్చింది అని ముఖ్యంగా కోడూరు అంటే బొప్పాయా, అరటి, మామిడి పేరు గాంచింది అని నేడు మామిడికాయ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కుదరక కనీసం కోతకోసిన తర్వాత కూలీలకు కూడా రాలేదని చాలామంది రైతులు కొన్ని తోటలను అలాగే వదిలేస్తునరాని కొంతమంది రైతులు అయితే అప్పులు తెచ్చి పంట పైన పెడితే కనీసం వాటికీ కొట్టిన మందులకి కూడా డబ్బులు వచ్చే పరిస్థితి లెదు అని తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక,అప్పులు కట్టలేక ఆత్మహత్య దిక్కు అనే వాపోతున్నారని ఇవన్నీ తెలిసిన కూటమి ప్రభుత్వం ఎక్కడ వాళ్ళని పట్టించుకున్న పాపాన పోలేదు అని నామమాత్రంగా జిల్లా అధికారాలు రైతులు దగ్గరకి వచ్చి 4 రూపాయల ప్రభుత్వం తరపున ఇప్పిస్తామని చెప్పి వెళ్లిపోయారని ఇప్పటి వరకు ఒకరికి కూడా ఇవ్వలేదు అని మరి దారుణం ఏంటి అంటే అధికారులు వచ్చిన వెళ్లిన తర్వాత మరో ఒక రూపాయి తగ్గించి ఫ్యాక్టరీ యజమానులు తీసుకుంటున్నారని, గతంలో 2005 లో వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నపుడు ఇటువంటి క్లిష్టపరిస్థితి వచ్చినపుడు ఫ్యాక్టరీ యజమానులు అందరిని పిలిపిచ్చి ప్రతి రైతు దగ్గర పది రూపాయలకు తగ్గకుండా తీస్కుకోవాలని లేని యెడల ఫ్యాక్టరీలను ప్రభుత్వం స్వాదినంలోకి తీసుకుని నడిపిస్తామని ముక్కుసూటిగా వారితో చెప్పడంతో ఆ మరుసటి రోజు నుండి 18 రూపాయలకు కొన్నారని అదే విధంగా వైస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరికరణ నిధి ఏర్పాటు చేసి ఇటువంటి క్లిష్టపరిస్థితిలో వారికీ అందించారాని ఇదే మన పక్క రాష్ట్రం అయినా కర్ణాటక లో కేంద్ర మంత్రి కుమారస్వామి వారి రాష్ట్రంలో మామిడి రైతుల ఇదే సమస్యతో బాధపడుతూ ఉంటే సంబంధిత శాఖ మంత్రి శివరాజు సింగ్ చౌహాన్ కి లేఖ రాయడంతో వెంటనే టన్ను 16 వేల రూపాయలతో 2లక్షల 50 వేల టన్నులు కొనడానికి ముందుకు వచ్చారని ఇదే మన రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వల్లే కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిందని ప్రగల్బాలు చెప్పుకుంటున్నారే కానీ మీరు ఎందుకు ఆదుకోలేకుపోతున్నారని ఆయన ప్రశ్నించారు. వీలు అయినంత త్వరగా రైతులకు గిట్టుబాటు ధరకల్పిచి వారి ఆదుకోవాలని లేని యెడల ఇదే మామిడికాయల యార్డ్ వద్ద జాతీయ రహదారి పైన ధర్నాకు కూర్చుంటామని లివైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నియోజకవర్గం ఇంచార్జి,మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులుఅన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి,సర్పంచ్ నరేంద్రవర్మ,హరికృష్ణ రెడ్డి,సుబ్రహ్మణ్యం రాజు,సుదర్శన్ రాజు, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, గుణిశెట్టి రమేష్,వెంకట్ రెడ్డి,కరీముల్లా సిద్దయ్య, డీవీ రమణ, గల్లా శ్రీను,మాథ్యూస్, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనతో ప్రజల మన్ననలు అందుకుంటున్న ఎమ్మెల్యే జహా

– టిడిపి నాయకులు బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు ప్రశంసలు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధి,ప్రజా శ్రేయస్సుకు అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా అహర్నిశలు శ్రమిస్తున్నారని పొన్నీటిపాళ్యం పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడులు ప్రశంసించారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేశారని కొనియాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మదనపల్లి పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలను అర్హులందరికీ అందజేసేవిధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారన్నారు. అదేవిధంగా ప్రతి నెల ఒకటో తారీఖున మూడు మండలాల్లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అంద జేయడం,సీఎం సహాయనిధి చెక్కులను నేరుగా లబ్ధిదారులు ఇంటికి వెళ్లి అందజేయడం ఆయన మంచితనానికి నిదర్శనమ న్నారు. నాయకులకు,కార్యకర్తలకు ఆపద వస్తే ఏ సమయంలోనైనా స్పందించే



నైజం ఎమ్మెల్యేదన్నారు. సుపరిపాలనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసలతోపాటు,నియోజకవర్గం ప్రజల మన్ననలు అందుకుంటున్నారని కొనియాడారు. అటువంటి నాయకుడు సారాధ్యంలో పనిచేయడంఎంతోఆనందంగాఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నిటిపాళ్యం పంచాయతీ నాయకులు జేసీబీ ఈశ్వర్ నాయుడు ,నయాజ్ షరీఫ్,ఖాదర్ బాషా,జనసేన బావాజాన్,రాజశేఖర్,అన్నయ్య కుమార్,శీన,రాజు,శివ,తేజ,సాయి,చెంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకోండి

– పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం – ఎంపీడీవో ఫణి రాజకుమారి




**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గ్రామ ప్రజలకు అవగాహన నిర్వహించారు మండలంలోని భాకరాపేట గ్రామంలో శనివారం ఎంపీడీవో ఫణి రాజకుమారి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గ్రామం పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని చిరు దుకాణాల వ్యాపారస్తులు ప్లాస్టిక్, వంటి పదార్థాలు డస్ట్ పిన్ లో వేసి గ్రామంలోకి వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనం, లో వెయ్యాలని ఆమె సూచించారు శివునిపల్లి, మిట్టపల్లి, పేరయ్య గారి పల్లె, బాకరాపేట గ్రామాల్లో పరిశుభ్రతను పాటించే విధంగా బ్లీచింగ్ పిచికారీ చేసి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించామని ఎంపీడీవో ఫణి రాజకుమారి తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామపంచాయతీ ఇంచార్జ్ సెక్రెటరీ సంధ్య, హరిత రాయబారులు పాల్గొన్నారు

## మదనపల్లెలో నేడు ఏకలవ్య జయంతి వేడుకలు

– జయప్రదం చేయాలని ఆహ్వాన కమిటీ పిలుపు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విలువిద్యలో అగ్రగణ్యుడు,గురుభక్తిలో సాటి లేనివాడు,గురువు లేకుండా అస్త్ర విద్యను అభ్యసించిన ధీరుడు,ఎరుకుల జాతి మూల పురుషుడు,మన ఆరాధ్య దైవం ఏకలవ్య జయంతి వేడుకలను నేడు అనగా ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని ఎరుకుల వారి ఆత్మీయ కలయిక ఆహ్వాన కమిటీ ప్రకటించింది. మదనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఎరుకుల కులబంధు మిత్రుల ఆధ్వర్యంలో 6వ ఆదివారం ఉదయం 9 గంటలకు మదనపల్లి,అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ నుండి గొల్లపల్లి రింగు రోడ్డు బైపాస్ మీదుగా ర్యాలీగా అక్షయ ఫంక్షన్ హాల్ చేరుకోవడం జరుగుతుందని ప్రకటించారు. ఏకలవ్యుని పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం ఆత్మీయ సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మదనపల్లి ఎమ్మెల్యే యం. షాజహాన్ బాషా,మదనపల్లె రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ వై. మేఘస్వరూప్, మదనపల్లి డియప్పి సాకే మహేంద్రలు హాజరువుతున్నారని వెల్లడించారు. కావున ఈ సమావేశానికిడివిజనులోనిఎరుకుల కులస్థులందరూ, పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య దినోత్సవంఆహ్వాన కమిటీ సభ్యులు పీవి రమణ,బొజప్ప,కిల్లా నాగరాజ,మల్లెల విశ్వనాథన్, రాజన్న, రామ్మూర్తి, శివ,ప్రకాష్ వేమ నారాయణలు పాల్గొన్నారు.



## ములకలచెరువులో సినీ నటుడు దావూద్

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని మదనపల్లి రోడ్డు, పోలీస్ స్టేషన్ ఎదురుగా శనివారం ఉదయం శ్రీవారి ఎంటర్ప్రైజెస్, మొబైల్‌షాప్‌నుసినీనటుడుదావూద్ ప్రారంభించారు. సినీ నటుడు దావూద్ కు పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో మొబైల్ షాప్ ఓనర్ గోవర్ధన్ సన్మానించారు. ప్రొద్దుటూరు కు చెందిన సినీ నటుడు దావుద్ శ్యాం సింగరాయ్,ప్రసన్నవదనం, ఒరేయ్ బుజ్జిగా, త్రిబుల్ఆర్,ఇస్మార్ట్ శంకర్, శ్రీమతి కుమారి, జెర్సీ, మర్డర్ సినిమాలతో పాటు పలు సీరియల్లలో నటించాడు. ఆషాడ మాసం బంపర్ ఆఫర్లో భాగంగా వాషింగ్ మిషన్, టీవీ, ఫ్రిజ్ లు కొన్నవారికి వెయ్యి రూపాయల విలువ గల కుక్కర్, ఎయిర్ బర్డ్స్ ఉచితంగా అందజేస్తున్నట్లు ఎంటర్ప్రైజెస్ యజమాని తెలిపారు. సినీ నటుడు దావూద్ రావడంతో ఆయనతో కలిసి ములకలచెరువు లోని పలువురు సెల్ఫీలు ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా బుల్లితెర, సినీ నటుడు దావూద్ మాట్లాడుతూ మరిన్ని సినిమాలలో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్దప్ప, మండల ఎంపీపీ సాయి లీల ఉమా మహేష్, ఎమ్మార్పీఎస్‌నియోజకవర్గ అధ్యక్షుడు ప్రతాప్ కుమార్, 9పియం గ్లాస్,వుడ్ యజమాని యాసాన్, జెసిబి సుధాకర పాల్గొన్నారు.



## తప్పుడు పోస్టింగ్లు పెట్టారని ఫిర్యాదు



**సుండు పల్లె మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా కించపరిచే విధంగా వాట్సప్ గ్రూపులలో పోస్టింగులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తెదేపా నాయకులు శనివారం సుండుపల్లె పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ శ్రీనివాసులు పిర్యాదు చేశారు. వాట్సప్ గ్రూపుల లో మండల పరిధిలోని కందలవాండ్లపల్లికి చెందిన కంచన రెడ్డి శేఖర్, సుండు పల్లె కు చెందిన షేక్ యూసుఫ్ అనే వ్యక్తులు వారికి సంబంధించిన వాట్సప్ గ్రూపులలో సాయి అనే వ్యక్తి చే మా నేత టిడిపి పార్లమెంట్ అధ్యక్షులుజగన్మోహన్‌రాజు , టిడిపి సీనియర్ నాయకులపై తప్పుడు కథనాలతో అసభ్యకర పోస్టింగులు ఫోటోలు పెట్టి మా పార్టీ , మా కార్యకర్తల మనోభావాలు దెబ్బ తినే విధంగా వ్యవహరించడం చాలా హేయ మైన చర్యని ఇలాంటివారిపైవెంటనే శాఖపరమైన చర్యలు తీసుకొనికఠినంగాశిక్షించాలని కోరారు. తెదేపామండలఅధ్యక్షులుకల్లెరెడ్డెప్ప ఆధ్వర్యం లో తెదేపా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి శివరాం నాయుడు, మాజీఎంపీటీసీమోహన్‌బాబు,తిమ్మ సముద్రం గ్రామ కమిటీ అధ్యక్షుడు శివరామ కృష్ణ ఎస్ఐకు పిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

# మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం...



దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు టిడిపి కార్యాలయంలో శనివారం తంబళ్లపల్లెనియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో మామిడి రైతులు ఎంతో నష్టపోయారని అన్నారు. మన టీడీపీ ప్రభుత్వంలో ఫ్యాక్టరీలుకొనుగోలుచేయాల్సిన ధర కిలో. రూ. 8,ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ కిలో రూ,4,గత ఏడాది తోతాపురి మామిడి ఉత్పత్తి 2.5 లక్షల మెట్రిక్ టన్నులు.ఈ ఏడాది తోతాపురి మామిడి ఉత్పత్తి 6.50 లక్షల మెట్రిక్ టన్నులు.ఎగుమతులు లేక గత ఏడాది 1.5 లక్షల మెట్రిక్ టన్నుల పల్ప్ మిగిలిపోయింది.ఈ కారణాలు మార్కెట్ పై ప్రభావంచూపడంతోరేటుకొంతవరకు తగ్గాయి. ప్రభుత్వం ముందుగానే అంచనా వేసి అప్రమత్తమై రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో సబ్సిడీని రైతులకు నేరుగా చెల్లిస్తోంది. ఇప్పటివరకు కొనుగోలు చేసింది 2 లక్షల 67 వేల మెట్రిక్ టన్నులు. గత 10 సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా పెరిగినదిగుబడి.వాతావరణపరిస్థితులు, సకాలంలో నీరు అందడంతో పెరిగిన దిగుబడి 2019-24 మధ్య తోతాపురి మామిడి ధర పలుమార్లు కిలో రూ.4 నుంచి రూ.6కు పడిపోయినా వైసీపీ ప్రభుత్వం రైతులకు ఒక్క రూపాయి కూడా సబ్సిడీ ఇవ్వలేదు.మార్కెట్ లో ధరల పతనం వల్ల రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా కిలోకు రూ.4 సబ్సిడీ ఇచ్చి మామిడి రైతులకు అన్ని విధాలా అండగా నిలబడింది. మామిడి పల్ప్ ఫ్యాక్టరీలను సిండికేట్‌గా మార్చి తోతాపురి రైతుల నుంచి తక్కువ ధరకు పంట కొనుగోలు చేసేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారు. ఈ కుట్రలకు మద్దతు తెలిపేందుకే జగన్ రెడ్డి చిత్తూరు జిల్లాకు వస్తున్నారా?ప్రభుత్వం కిలో రూ.8కి కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకుండా రైతుల నుంచి కిలో రూ.3లకే కొనుగోలు చేస్తున్నా పిఎల్ఆర్ ఫుడ్స్ సొంత కుటుంబ సభ్యులు కాదా? వైసీపీ నేత ప్రకాష్ రెడ్డికి చెందిన సిజిఆర్ ఫుడ్స్ కూడా రైతుల నుంచి కిలో రూ.3కే కొనుగోలు చేస్తున్న విషయం వాస్తవం కాదా?పల్ప్ వ్యాపారం చేసే టాసా, సన్నిధి వంటి కంపెనీలతో కూడా తక్కువ మొత్తానికి రైతుల నుంచి కొనుగోలు చేయించి మామిడి రైతులకు అన్యాయం చేస్తోంది వైసీపీ?చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో తోతాపురి మామిడి ఎక్కువగా ఉత్పత్తి అవుతోంది ఎస్సీ నియోజకవర్గాల్లోనే.తోతాపురి మామిడిని ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువకు కొనుగోలు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులను రోడ్డున పడేస్తున్న వైసీపీ మాఫియాకు అండగా నిలబడేందుకు జగన్ రెడ్డి పర్యటిస్తున్నారు.23.06.2025న కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లేఖ రాసి తోతాపురి మామిడి రైతులను ఆదుకోవాలని కోరడం జరిగింది అని అన్నారు..

తప్పుడు ప్రచారం:నష్టాల్లో ఉన్న మామిడి రైతును ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటుంటే ఒకవైపు అడ్డుపడుతూ, మరోవైపు కర్నాటకలో కిలో రూ.16కు కొంటున్నారంటూ తప్పుడు ప్రచారం చేసి రైతుల్లో ఆందోళన కల్పించి పైశాచిక ఆనందం పొందుతున్నారు.వాస్తవానికి కర్నాటకలో మండీల దగ్గర కిలోకు రూ.2, ఫ్యాక్టరీల వద్ద కిలోకు రూ.4 చొప్పున కొంటున్నారు. అదే ఆంధ్రప్రదేశ్ లో కిలో రూ.8 కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనికి అదనంగా రైతుకు కిలోకు రూ.4 చొప్పున ప్రభుత్వమే నేరుగా చెల్లిస్తోంది.మామిడిరైతులకుప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటూ వారిని ఆదుకుంటుంటే మరోవైపు వైసీపీ నేతలు సిండికేట్ గా మారి రైతు కష్టాన్ని దోచుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గం. మ్యాంగోపల్ప్ మీద ఉన్న 12% జీయస్టీని పూర్తిగా తొలగించాలని, పండ్ల రసాల ఆధారిత జ్యూస్ ల మీద ఉన్న 12% జీయస్టీని 5%కు తగ్గించాలని కేంద్ర ఆర్థిక శాఖామంత్రికి లేఖ రాసి రైతులకు ప్రభుత్వం అండగా ఉంది. కానీ వైసీపీ హయాంలోఈఅంశాన్ని కేంద్రం దృష్టికి తీసు కువెళ్లలేదు. కష్ట సమయాల్లో కిలో రూ.4 సబ్సిడీ ఇచ్చి ఆదుకుంటున్న ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసినందుకే జగన్ రెడ్డి మామిడి రైతులపై దండయాత్రకు బయలుదేరాడు అని అన్నారు..

## అన్నా క్యాంటీన్ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,కూడా చైర్మన్ ముక్కా



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు స్థానికప్రభుత్వ ఆసుపత్రి పక్కన నిర్మాణం చేపడుతున్న అన్న క్యాంటీన్ రూపుదిద్దుకుంటోంది. ఈ క్యాంటీన్ ద్వారా ప్రతిరోజూ వేలాది పేదవారికి నాణ్యమైన భోజనం అందించాలన్న సంకల్పంతో ఈ కార్యాచరణ ప్రారంభమైంది.రైల్వే కోడూరులో ఇదే మొట్టమొదటి అన్న క్యాంటీన్ కావడం విశేషం. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఈ క్యాంటీన్‌ను స్థాపనకు కారణమైన ముక్కా రూపానంద రెడ్డి కృషిని ప్రజలు హర్షాతిరేకాలతో స్వాగతిస్తున్నారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ పేదవాడి ఆకలి తెలిసిన వారిని దేవుడు అంటారు. ఇదే నమ్మకంతోనే మన ప్రియతమ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ సౌలభ్యం కలిగించారు. ఆయన బాటలో ఈ రోజు రైల్వే కోడూరులో తొలి అన్న క్యాంటీన్‌కు భూమి పూజ జరగడం గర్వంగా ఉంది. ఈ క్యాంటీన్ ద్వారా రోజుకు వందలాది మంది ఆకలితో నలిగే ప్రజలకు ఉచిత భోజనం అందుబాటులో ఉంటుంది. ఇది కేవలం క్యాంటీన్ మాత్రమే కాదు – ఇది మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు.అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఎవరూ ఆకలితో ఉండకూడదు అనే దృక్కోణంతో ఈ అన్న క్యాంటీన్ కార్యక్రమాన్ని ప్రజల ముందుకు



తీసుకువస్తున్నాం. అన్నం కోసం ఇబ్బందిపడే వాడే అసలైన పేదవాడు. అలాంటి వారికి భోజనం అందించడం ప్రభుత్వ బాధ్యత. మాకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ఎన్డీఏకుటమినాయుకులు, కార్య కర్తలు ,అభిమానులు,మీడియా వారు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో కూటమి ఏడాది పాలన సూపర్ హిట్

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హర్షం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పేరుతో చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ,ప్రజా సమస్యలను తెలుసుకుంటూ రాబోవు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపే దిశగా ప్రజాప్రతినిధులు ప్రజల్లోనే ఉండాలంటూ జాతీయ అధ్యక్షుడు ఆదేశాలతో మదనపల్లి నియోజకవర్గంలో చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు నాలుగో రోజు సిటిఎం పంచాయతీ పరిధిలో ప్రజా ప్రభంజనం మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరు కాగా ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పరిశీలకులు గురుమూర్తి గౌడ్,సురేష్ రాజు విచ్చేశారు.సిటిఎం పంచాయతీ నాయకులతో కలసి ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రజలకు చేకూరిన సంక్షేమ పథకాలను వివరిస్తూ,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగరు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా పెద్దలు చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి పెద్దసంఖ్యలో తెలుగు తమ్ముళ్లు ప్రజలు తరలిరావడం చాలా ఆనందంగా ఉందని,చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తూ ఇచ్చిన మాట నిలుపుకున్న ముఖ్యమంత్రిగా ప్రజల మన్ననలుపొందుతున్నారన్నారు.సంక్షేమ పథకాలతో పాటు పోలవరం,అమరావతి నిర్మాణాలు వేగవంతంగానిర్వహిస్తూభావితరాలకు ఆదర్శనీయమైన రాజధాని అందించేందుకు ముఖ్యమంత్రి



చంద్రబాబుకృషి అభినందనీయమన్నారు. సిటిఎం పంచాయతీనాయకులురామ్మూర్తి,జిలానీఖాన్, చలపతి, చల్లా నరసిం హులు,రెడ్డి రామ్మూర్తి (స్వామి), సిమెంట్‌నారాయణ,ముగాడిరామ్మూర్తి, వెంకట రమణారెడ్డి,నాదెండ్ల శివప్రసాద్,నవీన్ చౌదరి,బెల్లె రెడ్డి ప్రసాద్,పోతబోలు సుధాకర్,కప్పల శ్రీరాములు, టైగర్ సురేందర్ రెడ్డి,కొత్తవారిపల్లి నాయకులు ఓ.శ్రీనివాసులు,ప్రసాద్ నాయుడు,ఆశిక్, రఘుపతి నాయుడు,సహదేవ యాదవ్,ఎంపీడీవో తాజ్ మస్రూర్, ఆర్.ఐ.బాల సుబ్రమణ్యం, సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి పిఎన్ కాలనీ సమీపంలో ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. వివరాల మేరకు శెట్టిపల్లి గ్రామం సదిపిరి వాండ్ల పల్లెకు చెందిన జయ నారాయణరెడ్డి సదిపిరి వాండ్లపల్లి హరిజనవాడకు చెందిన రమేష్ అతని భార్య అలివేలు కోడలు రెడ్డమ్మ తో కలిసి కారులో రాయచోటికి వస్తుండగా పిఎన్ కాలనీ సమీపంలోకి రాగానే కడప పట్టణం సబ్ జైలు వద్ద నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ జాన్ ఆటోలో చిత్తూరు జిల్లా సోమల కు డ్రిప్ ఎరువులను లోడ్ చేసుకొని వస్తూ ఉండగా ఎదురెదురుగారెండువాహనాలు ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో అలివేలమ్మ, ఆటో డ్రైవర్ జాన్ కు కాలు ఫ్రాక్చర్ అయినట్లు తెలిపారు. రెడ్డమ్మ, జయ నారాయణ రెడ్డికి స్వల్ప గాయాలు కాగా రమేష్ కు ఎటువంటి గాయాలు కాలేదని తెలిపారు.గాయపడిన వారిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఈ మేరకు పోలీసులు విచారించి కేసు నమోదు చేయనున్నట్లు తెలియజేశారు.



## అంగ రంగ వైభవంగా పెద్దపీరు మెరువని



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో మొహరం పండుగ సందర్భంగా శనివారం తెల్లారుజామున పెద్దపీరు మెరవాణి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపీరుకు మొక్కులు మొక్కుకున్న భక్తులు పూలబాసికాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పీరు మెరవణి సందర్భంగా అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమం, తంబళ్లపల్లె పురవీధుల్లో పీర్లను ఊరేగింపు లో వందలాదిగా భక్తులు పాల్గొని తిలకించారు. పీర్లకు చదివింపులు చదివించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వాయిద్య బృందాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## గాయపడిన జింకకు మెరుగైన వైద్యం..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : కుక్కల దాడిలో గాయపడిన జింకను పశువైద్య సిబ్బంది ఆదుకున్న సంఘటన మండలంలో వెలుగు చూసింది. మండల శివార్లలోని బండ్రేవు-తంబళ్లపల్లె రహదారి వద్ద ఓ జింక కుక్కల దాడిలో తీవ్రంగాగాయపడినడవలేనిస్థితిలోకొట్టుమిట్టాడుతున్నసంఘటన తెలుసుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజారామ్ సిబ్బంది తంబళ్లపల్లె పశువైద్యురాలు ఇందుకుతెలియజేశారు,ఆమెతన సిబ్బందితో జింక కు ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైనచికిత్సలకోసంమదనపల్లిపశువైద్యకేంద్రానికితరలించడానికి సహకరించింది.సకాలంలోజింకకువైద్యంచేసిప్రాణాలు కాపాడిన వైద్యురాలు ఇందు, ఫారెస్ట్ అధికారి రాజారాం సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

